

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



గురువారం 18 సెప్టెంబర్ 2025 9 పేజీలు


## దేశం మొత్తం
# తెలంగాణ.. వైపు చూస్తుంది
### - తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో దేశం మొత్తం తెలంగాణ వైపు దృష్టి సారించిందని, తెలంగాణ కీర్తి గడించిందని తెలంగాణ మేధావులు తెలంగాణ వైపు చూస్తున్నారని ఆయ న అభివర్ణించారు. తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లా డుతూ.. తెల ంగాణ సా యుధ పోరా ట ఫలితం గా అప్పటి వరకు పల్లెల్లో నెలకొన్న వెట్టి చాకిరి, భావ వ్యక్తి కరణపైఆంక్షలు, మాతృభాష అణచివేత, మతపరమైన ధోరణులు తొలగి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుంచి (మిగతా 2లో)





## ఘనంగా ప్రజా పాలన
# దినోత్సవ సంబరాలు
### - త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి
### - ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అం తకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింప జేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర,(మిగతా 2లో)





# యుగపురుషుడు నరేంద్ర మోదీ
### - ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భ ంగా ఇందూర్ జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. విలేకరులతో మాట్లాడుతు...భారతమాత ముద్దుబిడ్డ మూడో సారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా (మిగతా 2లో)

# బైక్ అదుపు తప్పి మామ,కోడలు మృతి
### - కొడుకుకి తీవ్ర గాయాలు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలంలోని దుర్గానగర్ తండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం నందిపేట్ మండలం తల్వేద గ్రామా నికి చెందిన నీరడి నారాయణ (62),పూజ (25)(మామ,కోడలు)ఇద్దరు మృతి చెందగా.. చింటూ(కొడుకుకి)తీవ్ర గాయాలయ్యాయి.బుధవారం తెల్లవారుజామున నీరడి నారాయణ అనే వ్యక్తి తన కొడుకు





చింటు, కోడలు పూజను ఉదయం ఒక బైక్‌పై నిజామాబా ద్ బస్టాండ్‌లో దింపడానికి ఇంటి నుండి బయలుదేరగా (మిగతా 2లో)

## రైతులకు బస్తా యూరియా ఇప్పించలేని
# ఎంపీలు ఎందుకు ?
### - కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వల్ల మళ్ళీ చెప్పులు, పాస్ బుక్‌లు లైన్‌లో పెట్టే దౌర్భాగ్యం వచ్చింది
### - కాంగ్రెస్ బిజెపిలపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరం అవు తుంది. నెలరోజుల నుంచి బిఆర్ఎస్ నుంచి అన్ని వేదికల మీద ప్రభుత్వాని హెచ్చరిస్తు న్నాం. రేవంత్ రెడ్డిని తిడుతు న్నారు. శాపనార్థాలు పెడుతు న్నారు. అయినా కళ్ళు కనిపిస్త లేదా అన్నం లేకుండా, నిద్రాహారాలు లేక గంటల తరబడి రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్డిదె పోయిందన్నారు. చెప్పులు లైన్లో , పాస్ బుక్ లు లైన్ లో పెట్టే పరిస్థితి మళ్లీ వచ్చింది. రైతాంగం ఇబ్బంది పాలవుతున్నప్పటికీ చీమ కుట్టినట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నిజామాబాద్, బాల్కొండ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో (మిగతా 2లో)



# దేశం మొత్తం తెలంగాణ .. వైపు చూస్తుంది

**(మొదటి పేజి తరువాయి)**

ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ అన్ని మతాలను సమానంగా ఆదరిసస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు స్వర్గధామంగా పేరొందిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఋుత్ష్ర =వ౦౦ఎ%) నాయకత్వంలోని రాష్ట్రప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా వివిధ రంగాల్లో ప్రగతి సాధించిందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ అత్యవసర బృందాలు 15 ప్రాంతాల్లో 17 రక్షణ చర్యలు 1,251 మందిని కాపాడారని కమిషన్? ఛైర్మన్? చెప్పారు. ముంపు ప్రాంతాలలో 740 కుటుంబాలలోని సభ్యులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆహారం, మందులు, ఇతర సౌకర్యాలు అందజేయడం జరిగిందన్నారు. నష్టపోయిన 1,737 నివాస గృహాలకు రూ.81. 85 లక్షల పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రాణనష్టం జరిగిన ఆరు కుటుంబాలకు సీఎం చేతుల మీదుగా ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున అందజేసినట్లు తెలిపారు.జిల్లాలో 28,615 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని ప్రాథమిక నివేదిక అందించడం జరిగిందని కోదండ రెడ్డి అన్నారు. ఇంకా క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగుతు ఒదన్నారు. జిల్లాలో వరదల సమయంలో పోలీసు శాఖ అప్రమత్తత, సమన్వయంతో 800 మందికి పైగా రక్షించడం జరిగిందన్నారు. జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు శాఖ చర్యలతో పాటు ప్రజల సహాయ సహకారాలు అవసరమని తెలిపారు. అంతకుముందు హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ పోరాట అమరులకు కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆర్డీవో వీణ, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు బస్తా యూరియా ఇప్పించలేని ఎంపీలు ఎందుకు ?

**(మొదటి పేజి తరువాయి)**

యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు. తండాల్లో నుంచి వచ్చి యూరి యా తీసుకుపోవడానికి ఇబ్బందులు పడుతుంది ప్రభుత్వానికి కనబడడం లేదు. అట్లనే బాల్కొండ మండలంలో 100 సంచులు వచ్చాయి. 10 గ్రామాలకు ఎన్ని ఇస్తావు ? మెండోరా, వేల్పూరు మండలంలో 1 వెయ్యికి 90 సంచులు వచ్చాయి. ఎట్లా పంచుతారు మోర్తాడ్ మండలం డోన్ పాల్ గ్రామంలో పోలీసులను పెట్టీ టోకెన్లు పంపినీ చేశారు. ఎప్పుడైన ఇలా జరిగిందా,తోర్తి గ్రామంలో కూడా ఇదే కష్టాలు ఉన్నాయి. ఢిల్లీకి మూటలు పంపడం తప్ప వేరే ధ్యాస లేదు. కమీషన్లు దండుకోవడం మీదనే దృష్టి పెట్టారు. ప్రజల, రైతులు కష్టాలు మాత్రం పట్టవు. ఎంత అవసరం ఉంటుంది అనేది ముందే లెక్కలు తీసి కేంద్రానికి పంపించాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టు కేంద్రం రాష్ట్రానికి యూరియా పంపించాలి. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేక రైతులకు అవస్థలు ఎదురవుతున్నాయి. అవసరం ఉన్న యూరియాను కేంద్రాన్ని అడగడం తెలివి లేక కష్టాలు ఉన్నాయి. యూరియా కొరతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం. కాంగ్రెస్, బీజేపీ లకు 16 మంది ఎంపీలు ఉన్నారు. రైతులు ఇంత ఇబ్బంది పడితే ఎంపీలు ఏమి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడని మీ పదవులు ఎందుకు కాంగ్రెస్, బీజేపీ చేయడం వల్ల రైతులు రోడ్డున పడ్డారు. రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే అరవింద్ ఎక్కడికి వెళ్లాడు పెద్ద మాటలు, అడ్డగోలుగా తిట్టే అరవింద్ యూరియా ఎందుకు తెప్పించడం లేదు. మోడీ దగ్గర చాలా విలువ, పలుకుబడి ఉందని చెప్పే నిజామాబాద్ ఎంపి అరవింద్ ఎందుకు మాట్లాడడం లేదు. బీజేపీ 8 మంది ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదు. వెంటనే మోదీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలి. కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలా చూడలేదు. కేసీఆర్ దూర దృష్టి రైతులకు స్వర్ణ యుగంగా విలసిల్లిం ది. కేసీఆర్ ముందుగానే లెక్కలు వేసి కేంద్రానికి మంత్రుల బృందాన్ని పంపి యూరియా తెప్పించే వారు. రైతులు యూరియా కోసం ఇంత గోస పడుతుంటే ఎంపీలు గాడిద పల్లు తోముతున్నారా ? యుద్ధం వల్ల యూరియా అందడం లేదని ఒక ఎంపీ మాట్లాడుతున్నాడు. పనికి మాలిన యుద్ధం వలన యూరియా కొరత వచ్చిందని సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. ముందుచూపు లేక యూరియా కొరత. మోడీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలి. రైతులు తిరగబడితే ఎంపీలు రాజీనామా చేయాల్సి వస్తుంది. యూరియా బస్తా ఇప్పించలేని అసమర్ధ పాలకులు. మోడిని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ఎంపీలకు ఎందుకు లేదు. బడే భాయ్‌కు కోపం వస్తుందా చోటే భాయ్ కి ఇబ్బంది కలుగుతదనా రైతుల బాధలు తీర్చలేనప్పుడు ఎందుకు ఆ ఎంపీ పదవులు రేవంత్ రెడ్డి బెయిల్ కాన్సిల్ అయి మళ్ళీ లోపలికి వెళ్తాడనా, కాంగ్రెస్ ఎంపీలు యూరియా కోసం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదు ప్రజలకు మేలు చేయని మీ ఎంపీ పదవులు ఎందుకు రాజీనామాలు చేయండి. మోడీ దగ్గర పలుకుబడి ఉంటే అరవింద్ ఢిల్లీకి వెల్లి నిజామాబాద్ కు సరిపడా యూరియా తీసుకురావాలి. నిజామాబాద్ జిల్లాకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అయితే 72 వేల యూరియా వచ్చిందని అధికారులు చెపుతున్నారు. మరి వచ్చిన యూరియా ఎటు వెళ్ళింది ? కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్ కు వెళ్ళిందా? రైతులు స్టాక్ పెట్టుకుంటున్నారు అని కాంగ్రెస్ నేతలు, అధికారులు అంటున్నారు. రైతు ఏమైనా యూరియా తింటాడా ? అబద్ధాల లెక్కలు చెప్పుతూ, యూరియా సరఫరా చేసే సత్తా లేక , యూరియా తెప్పించే తెలివిలేక కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు అవగాహన లేక రైతులు రోడ్డుపైన పడ్డారు. ఒక్కసారి కూడా రైతులకు కేసీఆర్ పాలనలో యూరియా కోసం లైన్ కట్టే దుస్థితి రాలేదు. రైతుకు యూరియా బస్తా ఇవ్వలేని అసమర్థ ఎంపీలు రాజీనామా చేయాలీ. పదవుల్లో ఉండడానికి అర్హత లేదు అన్నారు.

## సంచార చేపల విక్రయం వాహనాల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించడం జరిగినది. కామారెడ్డి జిల్లాలో రెండు వాహనాలు మంజూరు కాగా దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన శ్రీమతి రంగోల్ స్వప్న మరియు నిజాంసాగర్ మండలంకు చెందిన శ్రీమతి ఇర్పానా బేగం వారికి పది లక్షల విలువగల రెండు వాహనాలు మంజూరు కాగా అందులో రూపాయలు ఆరు లక్షల సబ్సిడీ వర్తిస్తుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయాన్ని పొందాలని మంచి రుచికమైన చేపల వంటకాలను ప్రజలకు అందించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఎం సురేందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డిపిఎమ్స్ రాజయ్య, సురేష్, జిల్లా సమైక్య అధ్యక్షులు పుష్పరాని, మండల సమైక్య అధ్యక్షులు భూలక్ష్మి గ, అంబర్పేట్ వివో అధ్యక్షులు%జ% కార్యదర్శి సంఘం సభ్యులు మరియు సిసి లు శ్రీనివాస్, సత్యం ఫిషరీస్ శాఖ శ్వేత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా భారత్ ప్రధాని జన్మదిన వేడుకలు

**సూర్య- నవీపేట్**

భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు నందిగాం, కోస్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించి తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని. దేశవ్యాప్తంగా 1947 ఆగస్టు 17న సంబరాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం నిజాం నవాబు చేతుల్లో బందీగా మారిన సందర్భంలో నేనున్నానంటూ అప్పటి దేశ హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విమోచన కలిగించారని గుర్తు చేశారు. రజాకార్ల నుండి తెలంగాణ రాష్ట్రానికి విమోచన కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస రాధ, ఐటి సెల్ ఇంచార్జ్ పిల్లి శ్రీకాంత్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, రాము, బండారి రాజశేఖర్, భాను గౌడ్, వెంకట్, ప్రవీణ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ సంబరాలు

**(మొదటి పేజి తరువాయి)**

నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.కాగా, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## యుగపురుషుడు నరేంద్ర మోదీ

**(మొదటి పేజి తరువాయి)**

ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవ పక్వాడ కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవకార్యక్రమాలు నిర్వహించి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయ ులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు న్యాలం రాజు, రానాదీష్,మండల అధ్యక్షులు నాగరాజు,బీజేపీ ఓబీసీ నాయకులు, స్వామి యాదవ్,గిరి బాబు, మరియు డా.రాఘవేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు బీజేపీ నాయకులు ఆనంద్,పవన్ ముందడ,సంజయ్ పురోహిత్,చిరంజీవి, మరవర్ కృష్ణ,మఠం పవన్,నరేష్ గౌడ్, మున్నా,తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి మామ,కోడలు మృతి

**(మొదటి పేజి తరువాయి)**

మార్గమధ్యంలో దుర్గానగర్ వద్ద బైక్ అదుపుతప్పి ముగ్గురు కిందపడ్డారు. దీంతో మామ నారాయణకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు.కోడలు పూజకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కొడుకు చింటు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.సంఘటన స్థలాన్ని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ పరిశీలించారు.ప్రమాద ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## భారీ వర్షాల వల్ల తెగిపోయిన రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్లను రోడ్ల పునరుద్ధరణ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్.సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరంపల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అనిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన బిజెపి

**సూర్య బాన్సువాడరూరల్**

భారతీయజనతాపార్టీబాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్నిగురువారం ఘనంగా జరుపుకున్నారు.బాన్సువాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే,బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీ నారాయణ ఎగరవేశారు. అనంతరం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని అయ్యప్ప మందిరంలో ఆయన పేరుపై అర్చన,అభిషేకం అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మెగా రక్తదాన



శిబిరాన్ని ఏర్పాటు చేయగా పలువురు రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని చేపట్టి సామాజికసేవను ప్రతిబింబించారు.

కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి,రూరల్ అధ్య క్షులు మజ్జిగ శ్రీనివాస్, జిల్లాఉపాధ్యక్షులు లక్ష్మీనా రాయణ ,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మక్కన్న అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి,ఉమేష్, నాగ రాజు, దత్తు, ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, అనిల్, రామకృష్ణ, సీనియర్ నాయకులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి సాయిలు, మోహన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, నస్రుల్లాబాద్ మండల అధ్యక్షులు చందూరి హనుమాన్లు,బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికిరణ్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం

**- ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని మండల స్థాయి క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఇట్టి క్రీడ పోటీలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పతకవిష్కరణ చేశారు. విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేశారు. వేముల ప్రశాంత్ రెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఆర్ టి యు అసోసియేట్ సభ్యులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్వాగతాన్ని పలికి పోటీల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందజేస్తాయని విద్యార్థులంతా ప్రతిరోజు స్పోర్ట్స్ పై దృష్టిపెట్టినట్లయితే మానసిక ఉల్లాసం తో పాటు జీవనశైలిలో మార్పులు కూడా వస్తాయని అన్నారు. క్రీడ పోటీల్లో గెలుపోటములు సహజమని ఎవరు నిరాశ చెందాల్సిన పనిలేదని అన్నారు. మొదటి స్థానంలో నిలిచిన వారు జిల్లా స్థాయికి ,రెండవ స్థానంలో నిలిచిన వారు మొదటి స్థాయికి, ఓడినవారు ఏదో ఒక స్థాయిని అందుకోవడానికి ప్రయత్నాలు చేయాలని ఎప్పుడూ కూడా నిరాశకు లోను కావద్దని అన్నారు. అలాగే వేల్పూర్ పాఠశాల యొక్క కీర్తి ప్రతిష్టలను ఆయన గుర్తు చేశారు. వేల్పూరు పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ఈ పాఠశాల మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్లు ఐఏఎస్ ఉపాధ్యాయులు ఎన్నో రంగాల వ్యక్తులను ఈ పాఠశాల వెలికి తీసింది అని అన్నారు . ఇప్పుడున్న విద్యార్థులు కూడా ప్రతి రంగంలో ముందడుగు వేయాలని ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని విద్యార్థులో స్ఫూర్తిని నింపారు. పాఠశాలలోని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి పూల మాలలు వేసి శాలువుతో సత్కరించి మెమొంటో ను బహూకరించారు. అన్ని పాఠశాలల నుండి క్రీడా పోటీల్లో పాల్గొనడానికి విద్యార్థులు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని రేణుక ప్రధానోపాధ్యాయులు రాజన్న, మండల అభివృద్ధి అధికారి బాలకిషన్, ఉపాధ్యాయ సంఘాల నేతలు ,ఆయా పాఠశాలల పిఈటిలు, స్పోర్ట్స్ ఇన్చార్జిలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల నర్సారెడ్డి జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి, బద్దం రాజారెడ్డి, శివపాల్ ,రమేష్, రవి, కిషన్, నరసయ్య, అన్వేష్, ప్రతాప్, రంజిత్ ,రమేష్ ,రాజేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, శేఖర్, బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రజాపాలన దినోత్సవం

**సూర్య రాజంపేట**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజంపేట మండలంలో బుధవారం జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ జానకి జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజు జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం

**సూర్య ఇందూర్:**



భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై, భగవాన్ శ్రీ విశ్వకర్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.నర్సయ్య, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్, విశ్వకర్మ కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.

## నానో యూరియా వాడకం పై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో నానో యూరి యా వాడకం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శృతి మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి తిరుమల,సొసైటీ సేల్స్ మెన్ సతీష్ , సొసైటీ సెక్రెటరీ కృష్ణ, రైతులు సాయిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని పడగల్ వేల్పూర్ తదితర గ్రామాలలోని విశ్వ కర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోని ఆయా గ్రామాల అధ్యక్షులు సభ్యులు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినం

**- శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటర మణారెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తొ పాటు జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మురళీధర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ , నరేందర్ రెడ్డి, విపుల్, లక్ష్మారెడ్డి, తేలు శ్రీనివాస్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండలంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మానందం,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆకుల శేఖర్,పోలీస్ ఠాణాలో ఎస్ఐ రాజశేఖర్,అలాగే మాక్లూర్ ప్రాథమిక సహకార సంఘంలో ఛైర్మెన్ బూరోళ్ల అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అధికారులు ఎల్లవేళల తమ సహాయసహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి,ఎంపిఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వేణు,ఏపీఓ ఓంకార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన, విమోచనం, విలీనం, సమైక్యత దినోత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలో మంగళవారం సెప్టెంబర్ 17న పురస్కరించుకొని మువ్వెనల జెండాను వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఎగరవేశారు. రాష్టంలో అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిం చాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని కార్యాలయాల వద్ద అధికా రులు జాతీయ జెండాను ఎగురవేశారు. బిజెపి నాయకులు వివిధ గ్రామా లలో విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తూ జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహిస్తూ జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు వేరువేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల కార్యాలయాల ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంతో పాటు బస్వాపూర్ గ్రామంలో బుధవారం ఎమ్మార్వో సునీత దేవి గ్రామ పాలనాధికారుల కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా గ్రామ పలనాధికారులను ప్రభుత్వం నియమించడం జరిగిందని, సమస్యలు ఏవైనా ఉంటే గ్రామ పాలనాధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. గ్రామ పాలనా అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, గ్రామ పాలనాధికారులు కాశీరాం, రమేష్, సర్వేయర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ పరమాత్మ గౌడ్, బస్వాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

## “జాతీయ సమైక్యత దినోత్సవం “... జెండా ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి జాతీయ జెండా ఆవిష్కరణ ను బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కుంభాల రవి యాదవ్, మాసుల లక్ష్మీనారాయణ , అబ్దుల్ ఆఫీస్, లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్లు ,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణలిఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప



రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో "ప్రజాపాలన దినోత్సవం."

**సూర్య కామారెడ్డి టౌన్**

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్)లో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశ చరిత్రలో హైదరాబాద్ రాజ్య విలీనం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కిష్టయ్య మాట్లాడుతూ, భారత దేశ చరిత్రలో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం కావడం ఒక ముఖ్యమైన, చారిత్రక ఘట్టం అని అన్నారు. ఈ విలీనం వలన



హైదరాబాద్ రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్య ఫలాలు అందాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం, చరిత్ర శాఖ అధిపతి అంకం జయప్రకాశ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 చరిత్ర నేపథ్యాన్ని సవివరంగా వివరించారు. ఈ దినోత్సవం ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన ఒక చారిత్రక రోజుగా ఆయన గుర్తు చేశారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆ తర్వాత భారతదేశంలో విలీనం అయిన తర్వాత వచ్చిన మార్పులను ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.గణేష్, రాజేందర్, శ్రీకాంత్ రాథోడ్, మరియు పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ దినోత్సవం విద్యార్థులలో దేశ చరిత్ర పట్ల అవగాహన పెంచడానికి ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యోగుల ఇంక్రిమెంట్ సమస్యలపై వినతి పత్రం అందించిన టీ.జీ.వో. సంఘం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ టీ.జీ.వో. సంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కొందరు ఉద్యోగులకు ఇంక్రిమెంట్ విషయంలో తలెత్తిన సమస్యను పరిష్కరించమని నిజామాబాద్ జిల్లా ట్రెజరరీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్.దశరథంకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం,నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ,ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో టీ.జీ.వో సంఘం నిర్వహించే పాత్ర ముఖ్యమైనదని,డి.ఏ. పి.ఆర్.సి. పెన్షన్,హెల్త్ కార్డ్స్,ప్రమోషన్స్, బదిలీలు,వంటి ఉద్యోగుల అనేక అంశాలపై టీ.జీ.వో. సంఘం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.జీ.వో సంఘం కార్యదర్శి సంఘం అమృత్ కుమార్,టి.జి.ఓ. అర్బన్ ప్రెసిడెంట్ డాక్టర్ దండు స్వామి, కోశాధికారి దేవిసింగ్, లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి,చందర్, ప్రతిభ,గోపాల్,వెంకట రమణ,నరేశ్ కుమార్, దస్తప్ప,వెంకటేష్ గౌడ్, తదితర అధ్యాపకులు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు రాజేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం, ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ..నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డరని గుర్తు చేశారు. నిజాం పాలనకు చరమ గీతం పాడి, రజాకార్ల రక్కసి మూకలను అణిచి వేసి తెలంగాణను సాధించిన అమరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్, కుశలకంటి సతీష్, శివ, గజానంద్, జిల్లా బిజెపి మహిళా నాయకురాలు సుజాత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోగల దేవునిపల్లి లో విశ్వకర్మల ఆహ్వానం మేరకు పాల్గొని జెండా ఆవిష్కరించి విశ్వకర్మ పూజలో పాల్గొని ఆయన యొక్క ఆశీస్సులు కార్మికులకు ఉంటే సంక్షేమం చెందుతారని అభివృద్ధి బాట పడతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్ల వెంకటరమణ, గంగాధర్, కాంతం, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం... గౌరవ శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా కామారెడ్డి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గౌరవ శాసనసభ సభ్యులు లికాటిపల్లి వెంకటరమణారెడ్డిలి గారితో పాటు పట్టణ బిజెపి నాయకులు పెద్ద మొత్తంలో రక్త దానం చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మోటూరి శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, విపుల్, లక్ష్మారెడ్డి,తేలు శ్రీనివాస్, భారీ సంచులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ మండలాధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి, బద్దం రాజారెడ్డి, శివపాల్, రమేష్, రవి, కిషన్ ,నరసయ్య, అన్వేష్, ప్రతాప్, రంజిత్ ,రమేష్, రాజేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, శేఖర్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సహకారంతో బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 7 గంటలనుంచి షుగర్ సంబంధిత పరీక్షలు, 8 గంటల తర్వాత ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా నిత్యం జర్నలిస్టులు పని ఒత్తిడిలో ఇతరత్ర సమస్యల వాళ్ళ షుగర్,బిపి,గుండె నొప్పులు,దీర్ఘ కాలిక రోగాల భారిన పడుతున్నారు. దింతో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిభిరం నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని జర్నలిస్టులు వైద్య శిబిరంలో కుటుంబ సమేతగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి శేఖర్ నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**సూర్య మోపాల్**



మోపాల్ మండలం లో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కంజర లో నేడు తెలంగాణ విమోచన దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ జరిపి ఈ సందర్భంగా నేటి ప్రత్యేకతను ప్రిన్సిపాల్ విజయలలిత విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా జె వి పి సునీత మాట్లా డుతూ నిజాం నిరంకుశ పాలన నుండి మనం ఎలా విముక్తి పొందింది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వి పి రూపాని, పీడీ ఉదయశీల, కల్పన దేవసాని మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

## మెగా రక్తదాన శిబిరం

**- రక్తదాతలకు హెల్మెట్ ప్రధానం చేసిన రైల్వే ఎస్సై సాధు లింబాద్రి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి రైల్వే ఎస్సై సాధు లింబాద్రి గారు హాజరై రక్తదాత లకు ప్రశంస పత్రాలు మరియు హెల్మెట్లను అందజేశారు, ఈ కార్యక్ర మంలో డాక్టర్ బాలు రక్తదాతలు ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీబీపేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రంలో బుధవారం నాడు విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మరియు కాళికామాత ఆలయం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశ్వకర్మ సంఘం మహిళా సభ్యులు మంగళ హారతులు ధూప దీప నైవేద్యాలతో ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశానికి నరేంద్ర మోడీ చేస్తున్న సేవలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్,ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,పిట్లరాజయ్య, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి, మండల కోశాధికారి మహేందర్ రెడ్డి,ఏక్ నాథ్,బల్ల బాల్ లింగం, గ్రామాల అధ్యక్షులు నర్సా రెడ్డి, విలాస్ రెడ్డి,కుమ్మరి నరేందర్, బిజెపి నాయకులు,హాస్పటల్ సిబ్బంది, రోగులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన విశ్రాంత ఐఏఎస్ చక్రపాణి...

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగరంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలను విశ్రాంత ఐఏఎస్ అధికారి డి చక్రపాణి బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, 33 సంవత్సరాల క్రితం నేను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేశానని,ఆ సమయంలో విద్య వ్యవస్థలో, వైద్య రంగంలో, నీటిపారుదల రంగంలో, హార్టికల్చర్ రంగంలో చాలా మార్పులు చేశానని అవి నాకు ఇంకా తీపి జ్ఞాపకాలుగా మిగిలే ఉన్నాయన్నారు. విధాత నిర్దేశమొ విధి రాతయో కొంతమంది వైకల్యాన్ని సంతరించుకున్నారని కానీ నేడు శాస్త్రీయ పరంగా, విజ్ఞాన పరంగా సరైన సమయంలో జినోమ్ పరీక్షల ద్వారా, అవయవాల నిర్మాణం, మేదస్సు యొక్క స్థితి తెలుసుకోగలమని గర్భాస్త్రంలో ఉన్న శిశు ఏదైనా లోపాలతో ఉన్నట్లయితే లోపాలను సరిచేసి ఆరోగ్యకరమైన




సాధారణ శిశువును జన్మించడానికి నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సమాజాన్ని కోరారు. జినోమ్ ఏర్పాటు చేసిన పిసి గాంధీ తనకు మంచి మిత్రుడని ఈ రంగంలో ఆయన సహాయ సహకారాలు మనం తీసుకొని ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని అధిగమించడానికి అధికారులతో మాట్లాడతానని, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో కూడా మాట్లాడి... వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఒక రైతుకు ఒక సైనికుడికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్ ఫౌండేషన్ అశోక్ కుమార్ సామ్రాట్,స్నేహ సొసైటీ, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,బి సి టి యు రమణ స్వామి మానసిక వికలాంగులు, అందులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మానసిక వికలాంగులు చేస్తున్న ఒకేషనల్ ప్రొడక్ట్స్ ఒకేషనల్ ఉత్పత్తులు అయిన ఫినాయిల్ పూసలతో బ్యాగులు వస్తువులను పరిశీలించారు అనంతరం మానసిక వికలాంగులను అభినందించారు. అదేవిధంగా కార్యక్రమంలో రైతు సుధీర్ మహాజన్, సైనికుడు సురేష్ పోలిశెట్టి లను సన్మానించారు జిల్లా సైనిక వెల్ఫేర్ అధ్యక్షుడు సుర హర ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**సూర్య నసురుల్లాబాద్**




స్థానిక ఎస్.ఆర్.ఎన్.కె ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ అటానమస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.గంగాధ ర్ జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా టీచిం గ్,నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ సహాయ ఆచార్యులు డాక్టర్ బట్టు విటల్, పోతరాజు శ్రీనివాస్, అనిత, సుధాకర్ రెడ్డి, మనోహర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టారు.

## వరద బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ రాష్ట్ర ప్రతినిధి గంప శశాంక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన దూదాని జాగిర్ సింగ్ భారీ వర్షాలకు గోడ కూలి మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి భారీ వర్షాలు కురిసి 20 రోజులు గడుస్తున్న ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన చేసిన కూడా ఇప్పటివరకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోలేదని, ఇప్పటికైనా వెంటనే పంట నష్టపోయిన రైతులను, మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, నాయకులు రేవంత్ రెడ్డి, కనకరాజు, బోండ్ల సునీల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు ఉపాధ్యక్షులు పంతులు శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, కిరణ్, ప్రసన్న కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు

## పటేల్ తోనే తెలంగాణ విముక్తి

**సూర్య ఇందూర్**



భారత ప్రథమ హెూమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దూర దృష్టితోనే తెలంగాణ సంస్థానం భారత యూనియన్ లో విలీనమై తెలంగాణ ప్రజలు విముక్తి పొందిందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ సంస్థానం యూనియన్ లో కలిసిన సెప్టెంబర్ 17 చారిత్రాత్మక దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కార్గిల్ చౌరస్తాలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ప్రసంగించారు. నిరంకర నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా ఉద్యమించిన పోరాట యోధులు చిరస్మరణీయులని ఆయన తెలిపారు. హైదరాబాద్ సంస్థానాన్ని యూనియన్ లో కలపడానికి పటేల్ ఎనలేని కృషి చేశారని ఆయన చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దుర్గాదాస్,సునీల్,అజయ్,పూర్వ రాష్ట్ర నాయకులు ఎ రాకేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వినతి

**సూర్య ఇందూర్**




రాష్ట్ర ప్రభుత్వం నుంచి పోలీస్శాఖకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరయ్యేలా చూడాలని జిల్లా పోలీస్ శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి అధ్యర్యంలో అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షకీల్ పాషా మాట్లాడుతూ.. ఎస్ఎల్ఎస్, అడిషనల్ ఎస్ఎల్ఎస్లు, జీపీఎఫ్లు, 2018 పీఆర్సీ బకాయిలు, 2023 టీఏలు పెండింగ్లో ఉన్నాయని.. వాటిని విడుదల చేయాలని కోరారు. 2018 పీఆర్సీ బకాయిలు మాత్రం రాష్ట్రంలో ప్రతి శాఖకు అందజేశారని పోలీస్ శాఖకు మాత్రం రాలేదన్నారు. ఈ ఏడాదిలో విద్యాసంవత్సరం ప్రారంభమై చాలా రోజులైనా ఫీజులు కట్టడంలో పోలీసు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తెలుగువారికి పెద్ద పండుగైన దసరా ముందైనా పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని వారు కోరారు.

## శబరిమాత ను దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం కేంద్రంలో సద్గురు శబరిమాతాశ్రమాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి సందర్శించాడు. ఈ సందర్భంగా శబరిమాత జిని దర్శించుకున్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి తో పాటు సైంటిస్ట్ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి లను ఆశ్రమం నిర్వాహకులు వారిని ఘనంగా శాలువాతో సన్మాని ంచారు మాతాజీ ని దర్శించుకోవడానికి ఇతర రాష్ట్రాల నుండి వస్తుంటారని మాతాజీ దర్శిం చుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశ్రమము నిర్వాహకులు వారికి అమ్మవారు మాతాజీ ప్రత్యేక దర్శనం చేశా రు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురళీధర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఎల్లారెడ్డి నియో జకవర్గ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి కామారెడ్డి నియోజ కవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనం తరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మోడీకి అనుకూ లం గా ప్రత్యేక నినాదాలు చేశారు. అనంతరం ఇక్కడి నుండి నేరుగా సుమారు 500 మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా ఎర్రపహాడ్ మీదుగా లింగంపేట్ నుండి ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చేరుకున్నారు.

## అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలిగా మహాదేవి

**బాన్సువాడ**



బాన్సువాడ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన అధ్యక్షురాలి గా మహాదేవినిమరోసారి ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఆమె నాయకత్వంలో కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు .ఉపాధ్యక్షులుగా శివగంగ, రాధ, వజ్రమని ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా బీర్కూరు మండలానికి చెందిన సవిత,కోశాధికారిగా విజయ లక్ష్మిని ఎన్నుకున్నారు. సహాయ కార్య దర్శులుగా గౌరీ, రోజా,రేణుక,సోషల్ మీడియా ఇన్చార్జిగా అనురాధ ,సలహా దారు లుగా సంగమని,సరిత తదితరు లు నియమితులయ్యారు. సిడిపిఓను కలిసిన నూతన కమిటీ. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బుధవారం సిడిపిఓ సౌభాగ్యను కలిసి ప్రభుత్వ సేవలను పేదలకు చేరువచేయ డానికి కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. టీచర్లుఎదుర్కొంటున్న అధిక పని భారాన్ని గుర్తించి, సామరస్యంగా,సానుకూలంగా పనిచేసేలా సమష్టిగా కృషి చేయాలనిఅన్నారు. యూనియన్ బిల్డింగ్ కోసం కృషి చేస్తా..అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు కలిసి యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు మహాదేవి తెలిపారు. మహిళలకుసమావేశాలు,చర్చలు నిర్వహించేందుకు సౌకర్యంగా ఉండే స్థలంఅవసరమనిపేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి గతంలో ఇదే విషయాన్ని తెలియజేశా మని,ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## స్వస్త్ నారీ సశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమ వేదిక

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ పీహెచ్ సీ లో స్వస్త్ నారీ సశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం బుధవారం విజయవంతం అయింది. ఇందులో భాగంగా పీడియాట్రిక్ డా.శివ శంకర్ ఆధ్వర్యంలో 60మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ, సకాలంలో వైద్య సాయం,సమాజ సంక్షేమ బలోపేతం ఈ కార్యక్రమ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టే వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని డా.స్రవంతి అన్నారు. ఈ కార్యక్రమంలో డా.యశ్వంత్,సీహెచ్ ఓ హరనాథ్ గౌడ్, సూపర్ వైజర్లు మధుమతి, మేర మ్మ, ల్యాబ్ టెక్నిషియన్ వీరయ్య గౌడ్,ఫార్మసిస్ట్ రవి కుమార్, నర్సింగ్ ఆఫీసర్లు జ్యోతి,సరలా రాణి, బాలమని, రేష్మ,ఏఎన్ఎంలు ఆశాలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య మాక్లూర్**




మండలంలోని దాస్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు అనే పునాది చాలా ముఖ్యమని,క్రమశిక్షణ,కృషి,పట్టుదలతో విద్యను అభ్యసిస్తే విజయాన్ని సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారా.. పైపైన బాగు చేశారా..

**- సుమారు రెండు కిలోమీటర్లు.. -నానా అవస్థలు పడుతున్న మూడు గ్రామాల ప్రజలు...**

**సూర్య- నవీపేట్**

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతుంటే కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా 6 నెలలు తిరగకుండానే రోడ్లు ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నాయి. మండల కేంద్రం నుండి ఫతేనగర్, రాంపూర్, ఎల్ కె ఫారం గ్రామాలకు నిత్యం ప్రయాణించే రహదారి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులలో భాగంగా రైల్వే అధికారులు మూసివేశారు. రోడ్డు మూసివేయడంతో మూడు గ్రామాల ప్రజలు నాగేపూర్ మీదుగా రాకపోకలు సాగించాల్సి రావడంతో 3 కిలోమీటర్ల రహదారి కాస్త 10 కిలోమీటర్లు పెరిగింది. నాగేపూర్ అండర్ బ్రిడ్జి దాటడం ఒక ఎత్తు అయితే అండర్ బ్రిడ్జి నుండి గ్రామాలకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర నానా అవస్థలు పడవలసి వస్తుంది. ఆ దారి వెంట వెళ్లాలంటే మూడు గ్రామాల ప్రజలు హడలెత్తిపోతున్నారు. కాలి నడకన వెళితే అడుగు



తీసి అడుగు వేయలేని పరిస్థితి. ద్విచక్ర వాహనంపై వెళ్తే రోడ్డు దాటుతామని గ్యారెంటీ లేదు. నిత్యము సుమారు రెండు కిలోమీటర్ల మేర విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే రోగులు, గర్భిణుల పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. ఆరు నెలల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షల మంజూరు కాగా కాంగ్రెస్ మండల ప్రధాన నాయకుడు కాంట్రాక్టు పనులు చేపట్టాడని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా నాణ్యమైన పనులు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశిస్తుంటే ఆయన అనుచరుడిగా కొనసాగుతూ ఆయన ఆదేశాల మేరకు నాణ్యమైన పనులు చేయకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తూతూ మంత్రంగా మొరం వేసి రోడ్డును నిర్మించారని మూడు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి కోట్ల రూపాయలను మంజూరు చేసి ఖర్చు చేస్తుంటే నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి ఇష్టానుసారంగా కాసుల కోసం కక్కృతి పడి కాంట్రాక్టర్లు నాసిరకంగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆరు నెలల క్రితం 5 లక్షల నిధులతో నిర్మించిన రోడ్డు ఆరు నెలలు తిరగకుండానే ఈ స్థితికి చేరిందని ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణలో నాసిరకంగా లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకొని మెరుగైన రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టేట్ లెవెల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య రెంజల్**



నెట్ బాల్ అండర్ 19 లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ తెలిపారు. మండలంలోని తాడిబిలోలి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన అండర్ 19 నెట్ బాల్ లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అమర్,అజయ్, రాకేష్, నాయన శ్రీ, శృతిలు ఎంపిక కావడం జరిగిందని ఆమె తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## గాయత్రి విశ్వకర్మ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**సూర్య ఇందూర్**



ఇందూరు లోని పూలాంగ్ చౌరస్తాలో గల వెంకటేశ్వర ఫర్నిచర్ ప్రాంగణంలో సృష్టికర్త విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ పురహితులతో విశ్వకర్మ యజ్ఞం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ సోదరులు సోదరీమణులు యజ్ఞంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .విశ్వకర్మ జయంతి సందర్భంగాశ్రీ గాయత్రి విశ్వకర్మ (వడ్రంగి ) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులాచారి ముఖ్య అతిథి గా విచ్చేసారు. యజ్ఞం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ అధ్యాత్మిక కార్యక్రమం లో భక్తులు, విశ్వబ్రాహ్మణ కుల సంఘాల సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ బండోజి, సంజీవ్, సుమంత్, రాజేష్, లక్ష్మణ్, ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ డి సి సి బ్యాంకు వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ని పరామర్శించిన నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



ఎన్ డిసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి గారి మాతృ మూర్తి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. మోపాల్ మండలం బోర్గం పి గ్రామం లోని చంద్రశేఖర్ రెడ్డి నివాసనికి వెళ్లి నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గారు పరామర్శించటం జరిగింది. వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీ చైర్మన్ శ్రీనివాస్, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, మునిపల్లి సాయరెడ్డి, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి, అశోక్, తదితరులు వున్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అంటే త్యాగం, ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించి అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి అర్పించారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు.

## కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**సూర్య- నవీపేట్**



బికినెల్లి పంచాయతీ కార్యదర్శిని వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని బుధవారం సిఐటియు డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వ ర్యంలో బికినెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిని అరెస్టు చేసి చర్యలు తీసు కోవాలని, బోధన్ సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని డిమాం డ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా సిఐటియు గౌరవ అధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. పంచాయతీ కార్మి కులు చేయాల్సిన పని కాకపోయినప్పటికీ ట్రాక్టర్ పై విద్యుత్ స్తంభాలు తీసుకురావాలని కార్యదర్శి ఆదేశించారని, కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే రెండు ప్రాణాలు గాలిలో కలిసి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. సిఐటియు ఆందోళన మేరకు కుటుంబ సభ్యుల కు ఔట్ సోర్సింగ్ ఉద్యోగలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా మని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని వెంటనే కార్యదర్శి పై చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, దేవన్న, దేవకి, పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



నాగిరెడ్డిపేట్ మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన లలిత కుమారిని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని, అర్హులైన వారికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు షాయద్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఇమామ్,పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య బోధన్**

బోధన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలు ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ వేడుకల్లో భాగంగా సబ్ కలెక్టర్ వికాస్ మాహతో, తాసిల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని వారు నొక్కి చెప్పారు. ప్రజాపాలన విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు పాషా మొయినుద్దీన్, తూము శరత్ రెడ్డి, అంకు దాము, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో తరలించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**



డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అశోక్ గాబ్రీ (35) సంవత్సరాలు అనే వ్యక్తి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పడిపోవడం జరిగింది. అట్టి వ్యక్తికి తలకు బలమైన గాయాలు అయి తీవ్రంగా రక్తస్రావంతో బాధపడుతున్నటువంటి వ్యక్తిని అటువైపు నుంచి వెళుతున్నటువంటి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్. గమనించి తన కారు ఆపి ఆ వ్యక్తిని పరామ ర్శించి సత్వరముగా అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ లో ఆ వ్యక్తిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా డిచ్పల్లి ఎస్సై ఎం.డి షరీఫ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో ఘనంగా నిర్వహించారు.తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ లో శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ముందర ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి,మైనర్ ఇరిగేషన్ కార్యాలయం ముందర ఈఈ భాను ప్రకాష్, వ్యవసాయాధికారి కార్యాలయం ముందర మండల వ్యవసాయాధి కారిని లావణ్య, మండల విద్యా వనరుల కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయల ముందర ఆయా పంచాయతీల ప్రత్యేకా ధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శ్రావణ్ కుమార్, మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీవో కరుణాకర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చంద్రమోహన్ జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల లోపు ప్రజాపాలన తో రాష్ట్రంలోని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ వేడుకలలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ నారి స్వశక్తి పరివార్ స్కీంలో మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి...!

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం స్వచ్ఛ నారి స్వాశక్తి పరివార అభ్యనికర స్కీమ్ కింద ఎవరైతే స్త్రీ లు ఉన్నారో వారు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ సూచించారు, ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు బిపి, షుగర్, క్యాన్సర్, ల గురించి వివరించారు, ఆరోగ్య పరీక్ష నిర్వహిస్తున్న మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సచిన్ జనధర్ రెడ్డి రాజేశ్వరి ,సూపర్వైజర్ సుధ, ఇంద్ర, ,సావిత్రి, ప్రమీలతోపాటు మెప్మా అర్ పి లు, కిరణ్, స్వర్ణలత , సోనీ , భవాని మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

సూర్య



# తెలంగాణ పోరాట యోధుల పటిమను భావి తరాలకు తెలియజేయాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు దినేష్ కులాచారితో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయ ణ మాట్లాడుతు 1947 ఆగస్టు 15న భారతదే శనికి స్వాతంత్రం లభించి దేశం నలుమూలల సంబరాలు జరుపుతుంటే దేశం నడిబొడ్డున ఉన్న



హైదరాబాద్ సంస్థానం మాత్రం ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో బందీగా ఉండటం జరిగిందన్నారు. కాసిం రాజ్వి లాంటి క్రూర మృగాలు మన తెలంగాణ ఆడబిడ్డల మానాలు దోచుకుని బట్టలిప్పి బతుకమ్మ ఆడించిన సందర్భంలో ఎదురు తిరిగిన ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరులను సజీవంగా దహనం దుర్మార్గుడు నిజాం నవాబు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పాలేపు రాజు, జిల్లా కార్యదర్శి జోతి, జిల్లా బీజేపీ నాయకులు, బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే మా లక్ష్యం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయము నందు గ నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభింపబడిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనస భ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నా రు. అనంతరం దుబ్బ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరంను ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేశవ్యాప్తంగా మహిళలు మరియు పిల్లలకు ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడం, మెరుగైన వైద్యం, నాణ్యమైన సంరక్షణ మరియు అవగాహనను నిర్ధారించడం కోసం



కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 కేంద్రాలలో వైద్య & ఆరోగ్య అధికారులు మహిళలకు సేవాలాదిస్తారని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఈఎన్‌టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము ఇతర కాన్సర్, రక్తహీనత, టెలిమానస్ సేవలు, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్ సెల్ ఎనిమియా తదితర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. మాతా శిశు సంరక్షణ (ఎంసీపీ) కార్డు, ప్రధానమంత్రి మాతృ వందన కార్యక్రమంలో పేర్లు నమోదు, సికిల్‌సెల్ కార్డు, పోషన్ ట్రాకర్‌లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. వైద్య & ఆరోగ్య అధికారులు మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో DMHO- డాక్టర్ రాజశ్రీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ DMHO డాక్టర్ అంజనా, DCHS డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ దుబ్బ డాక్టర్స్ సుశానా, తాజా మాజీ కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక, శ్రీధర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో తెలంగాణ విమోచన దినోత్స వం దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రోజు, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయిన రోజును స్మరించుకుంటారని ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి, భారత స్వతంత్ర తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, తెలంగాణ తల్లి, చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులకు ఈ యొక్క దినం యొక్క ప్రాధాన్యతను తెలపడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ విమోచనోద్యమం 1946 నుండి 1948 వరకు నిజాం సంస్థానంలో ప్రజలు చేసిన వీరోచిత పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటరని. సుమారు 560 కి పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశ ంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి దక్కుతుంద న్నారు వారి కృషి ఫలితంగానే హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత సమాఖ్యలో విలీనం చేసి సెప్టెంబర్ 17న నిజాం పాలన నుండి విముక్తి ని కలిగించ టం జరిగిందన్నారు, హైదరాబాద్ రాజ్యం భారత సమాఖ్యలో విలీనమైంద న్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, ఎం ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ లో ప్రజా పాలన వేడుకలు పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ నిజాం సంస్థానంలో తెలంగా ణ ప్రజలు నిజాం ప్రభువులు, దొరలు, దేశ్ముకుల దోపిడీకి, దౌర్జన్యానికి గురై ఎలాంటి స్వాతంత్రం, మానవహ క్కులు లేకుండా వెట్టి చాకిరి చేస్తూ జీవించేవారు. అలాంటివారు సంఘ టితమై సాయుధ పోరాటం చేసి భారతదేశ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ద్వారా భారత ప్రభుత్వం స్పంది ంచి పోలీస్ చర్య తీసుకోవడం ద్వారా నిజాం రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించార న్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల చేపట్టిందని ఈ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో విజయ వంతంగా చేపట్టామని అన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల నుండి జిల్లా ప్రజలను రక్షించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన వారందరి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ మండల జట్టుకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**- ప్రిన్స్ పాల్ రఫత్**

**సూర్య ఎల్లారెడ్డి**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ అండర్ 14, 17 జట్లను బుధవారం ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహించారు . దీనిలో భాగంగా తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు వాలీబాల్ ఎల్లారెడ్డి మండల జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ తెలిపారు. త్వరలో గాంధారి లోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఎంపికైన నలుగురు విద్యార్థులను బుధవారం పాఠశాల పిఈటి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు బాలరాజ్, ప్రవీణ్, మంజూర్ ఖాన్ తదితరులు అభినందించారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్స వం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్ జండా ఎగురవేయడం జరిగింది. అనంతరం పోలీస్ లైన్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్స్,మరియు నోట్ బుక్స్ లు,పెన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదన పు డి.సి.పి ( అడ్మిన్ ) బస్వారెడ్డి,అదనపు డి.సి.పి ( AR ) రాంచంధర్ రావ్,సైబర్ క్రైమ్ ఏ.సి.పి వై వెంకటేశ్వర్లు,సి.సి.ఎస్, ఎ.సి.పి నాగేంద్ర చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సి.ఐ లు ,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,ఐటి కోర్, సెంట్రల్ కాంప్లె సెల్,స్పెషల్ బ్రాంచ్,సిసిఆర్బి సైబర్ క్రైమ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన భాజపా నాయకులు

**సూర్య బీర్కూర్**



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని భాజపా నాయకులు బీర్కూర్ మండల కేంద్రంలోని రామా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సాయికిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం ఉన్నతస్థానంలో ఉండడానికి కి కారణం మన ప్రధాని నరేంద్రమోడీ అని, రాబోవు రోజులలో కూడా మన ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండి దేశాన్ని అభివృద్ధి పథములో ముందుకు తీసుకువెళ్తారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగేష్, ఉపాధ్యక్షు డు హనుమాన్లు, వడ్ల బసవరాజ్, నాయకులు పోచిగుండ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల స్థాయి నాయకుల సమావేశం

**సూర్య మాక్లూర్**



కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛా ర్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో ఆలూరు మండలం కల్లెడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. తమ పార్టీ కేటాయించిన నాయకులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా డిసిసి కార్యదర్శి దేగ పోశెట్టి,ఆర్మూర్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వైఎస్,వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్,దయాకర్ రావు, రాజు,ముత్యం రెడ్డి,బండారి రమేష్,శివకృష్ణ,సిరికొండ మహేష్, శ్రీనివాస్, హబీబ్,నర్సారెడ్డి,కృష్ణ,శ్రీను,గంగారాం,నర్సింగ్,ప్రభాకర్,ధర్మాన్న,సాయినాథ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్, శ్యామ్, మనోహర్, దినేష్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేందర్ మోదీ జన్మదిన వేడుకలు

**సూర్య రెంజల్**



భారత ప్రధానమంత్రి నరేందర్ మోదీ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రెంజల్ మండలంలోని నీలా లో కేకులు కట్ చేసి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ... ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలలో భారతదేశము యొక్క గొప్పతనాన్ని చాటిన మహానేతని కొనియాడారు. అనంతరం తెలంగాణ వియోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేసి అమరుల యొక్క త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మేక విజయ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, మండల ఇన్చార్జి కుర్రోళ్ల శ్రీధర్, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను ఆకర్షించేలా మినీ ట్యాంక్ బండ్‌ను తీర్చిదిద్దాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై సమీక్ష



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మినీ ట్యాంక్ బండ్ తో పాటు న్యాల్ కల్ రోడ్ ఆర్టీసీ డిపో-2, పద్మానగర్, గౌతంనగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అనువైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ఆహ్లాదకర వాతావరణం, ఉద్యానవనం, చిన్నారుల కోసం ప్లే జోన్ తదితర వసతులు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న బాక్స్ క్రికెట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా దీని నిర్వహణను ప్రైవేట్ వారికి వేలంపాట ద్వారా కేటాయించాలని ఆదేశించారు. రఘునాథ చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలకు పూర్తి స్థాయిలో అద్దె వసూలు చేయాలని, ప్రస్తుతం ఇందులో ఉంటున్న వారు అద్దె చెల్లించకపోతే వారి ఒప్పందాన్ని రద్దు చేసి కొత్త వారికి మడిగెలు అద్దెకు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా పచ్చదనాన్ని పెంపొందిస్తూ, మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం పద్మానగర్, న్యాల్కల్ రోడ్, గౌతంనగర్ లలో చేపట్టనున్న ఇంజనీరింగ్, రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన ప్రదేశాలను కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. గౌతంనగర్ లో మంచినీటి ట్యాంక్ కు మరమ్మతులు జరిపించాలని, ట్యాంక్ చుట్టూ నీరు నిలువ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### - రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల క్రితం నిర్వహించిన సమీక్ష సందర్భంగా చేసిన సూచనలను పక్కాగా పాటిస్తున్నారా, ఏమేరకు ప్రగతి సాధించారు అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరులో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే రెవెన్యూ విభాగం పనితీరులో మార్పు కానరాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మ్యుటేషన్ లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించినప్పటికీ ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రెవెన్యూ విభాగం అధికారులను నిలదీశారు. ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులే సంబంధిత పోర్టల్ ద్వారా మ్యుటేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా నేరుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే, వారి దరఖాస్తులను కూడా రెవెన్యూ విభాగం అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. పన్ను వసూళ్లు, మ్యుటేషన్ తదితర ప్రక్రియలు అన్నీ పూర్తి పారదర్శకంగా జరగాలని, జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని, భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమద్ధీకరణ ప్రక్రియలను వెంటవెంటనే చేపడుతూ నగర పాలక సంస్థకు ఆదాయ వనరులను పెంపొందించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నాగమడుగులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

### - బుధవారం మరో ఇద్దరు గల్లంతు

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మండలంలోని అచంపేట్ గ్రామ శివారులో గల నాగమడుగు నీటిలో గల్లంతైన యువకుడు మృతదేహం మంగళవారం లభ్యం అయింది. నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల గ్రామానికి చెందిన నేల చూపుల ప్రవీణ్( 34) అనే వ్యక్తి మంగళవారం అచ్చంపేట గ్రామం నుండి ఆయన స్వగ్రామమైన వెలుట్ల గ్రామానికి తిరిగి వెళుతుండగా ప్రమాదవశాత్తు నాగమడుగు నీటిలో మునిగి గల్లంతయ్యాడన్నారు. బుధవారం అతని మృతదేహాన్ని వెతికి కొడుకు చేర్చారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతయాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

### - మరో ఇద్దరు గల్లంతు

బుధవారం నాగమడుగు నీటిలో మరో ఇద్దరు గల్లంతయ్యారని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. బంజపల్లి గ్రామానికి చెందిన వడ్ల రవీందర్( 42), బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుడి మొగులయ్య (36) గల్లంతయ్యారన్నారు. వారి ఆచూకీ కోసం వెతుకుతున్నామన్నారు.

## మున్నురుకాపుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో బుధవారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులంతా రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్,శేఖర్,సుమన్, సందీప్ ,శ్రీనివాస్,హరీష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం, మరియు మండల పరిషత్ కార్యాలయంలో తాహసిల్దార్ భుజంగరావు, మండల పరిషత్ అధికారి మహబూబ్ జండా ఆవిష్కరణ నిర్వహించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తాహసిల్దార్ భుజంగరావు మాట్లాడుతూ ఐక్యతతోనే విజయాన్ని సాధించగలమని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## బహుజన బతుకమ్మ పోస్టర్లను ఆవిష్కరించిన గ్రామ ప్రజలు

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కల్ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ పోస్టర్లను ముప్కల్ గ్రామ ప్రజలు బుధ వారం ఆవిష్కరించడం జరిగి ంది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం మాట్లాడుతూ బతుకమ్మ పుట్టిందే విమలక్క ద్వారానే, తెలంగాణలోని గ్రామాలలో విమలక్క బహుజన బతుకమ్మ ను నిర్వహిస్తూ ఈనెల 4వ తారీఖన ముప్కల్ గ్రామం లో ఈ కార్యక్రమ నిర్వహణ ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విడీసీ అధ్యక్షులు సిద్ద రమేష్,టి.సాయన్న, గంగారాం , లింగం,సంజీవ్ థామస్, నర్సయ్య, కల్లు సామి,పద్మ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత కుమారి జెండాలను ఆవిష్కరించారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినం కాదు... ముమ్మాటికి విద్రోహ దినమే

### - సిపిఐ (ఎంఎల్) కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ.

**సూర్య కామారెడ్డి టౌన్:**



భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం విరోచితంగా పోరాడి తమ అమూల్యమైన 4000 ప్రాణాలను బలి తీసుకున్న రోజు సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పి డి ఎస్ యు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను నివాళి అర్పించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి సురేష్. జిల్లా నాయకులు ప్రవీణ్ శ్రీకాంత్, జైత్రాం, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారికిశాలువాతో సన్మానం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణం, కేంద్రంలోని నాలుగో వార్డు పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి ఇటీవల నియమితులైన గ్రామపాలన అధికారి హనుమడ్లును బుధవారం దేవునిపల్లి గ్రామస్తుల తరఫున మాజీ ఎంపీటీసీ నాగం పరంధాములు, మాజీ కౌన్సిలర్ ఎరుకల సాయిలు లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూల బోకేను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , జి పి ఓ హనుమడ్లు కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపాలన అధికారి హనుమడ్లు మాట్లాడుతూ హెడ్ క్వార్టర్ దేవునిపల్లితో పాటు మల్లయ్యపల్లి రెండు గ్రామాలకు తను గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్నానని, గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాను, సమస్యల పరిష్కారంలో చురుకైన చర్యలు తీసుకుంటాను, గ్రామస్తుల సహకారంతో హెడ్ క్వార్టర్ అయినటువంటి దేవునిపల్లి , మల్లయ్యపల్లి ,గ్రామాలలో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాను అని పేర్కొన్నారు. తనను సన్మానించిన గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### - ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పలువురు రక్తదానం
### - ఆసుపత్రిలోని పలువురు రోగులకు పండ్ల పంపిణీ
### - కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి.

**సూర్య ఎల్లారెడ్డి**



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం నుండి ర్యాలీగా ఎల్లారెడ్డి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.ఎల్లారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి, ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ చెందిన పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి పండ్లను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో, నీలం చిన్న రాజులు,రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ బాణాల లక్ష్మారెడ్డి మర్రి బాలకిషన్ బాపురెడ్డి, బత్తిని దేవేందర్ , హైమా రెడ్డి ,జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ మండల అధ్యక్షులు నర్సింలు మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ మాజీ అధ్యక్షులు కుచులకంటి, సతీష్, ఎస్ఎన్, రెడ్డి సీనియర్ నాయకులు ప్యాలాల రాములు,శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత,హారిక,రజిత ప్రధాన కార్యదర్శులు కుచులకంటి,శంకర్, శ్రీను, పంతుల మహేందర్,జక్కుల అశోక్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, అల్లం పండరి ,సాయిలు ,కార్యదర్శి బంజపల్లి శివ,మామిడి రమేష్, జనుముల, పోచయ్య కోశాధికారి గజానంద్ యువ నాయకులు హరికృష్ణ, జంగశివ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డయాబెటిస్‌కు చెక్ పెట్టే జొన్న రొట్టె..!

## జొన్న రొట్టె , రాగి జావాతో, ఏ వ్యాధి మనకు దరిచేరదు..!

**- డాక్టర్ జనరల్ సర్జన్ నాగేశ్వరరావు**

**- పట్టణ ప్రాంతాల్లో వెలుస్తున్న జొన్న రొట్టెల కేంద్రాలు - ఉపాధి పొందుతున్న మహిళలు**

**సూర్య ఎల్లారెడ్డి 01**

సమాజంలో ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యమిస్తున్నారు. ప్రస్తుత వాతావరణం, ఆహారపు అలవాట్లలో మార్పులు, రసాయనిక ఎరువులతో పండించిన ఆహార పదార్థాలు వెరసి మానవుని శరీరం విషతుల్య మవుతున్నది. 40 ఏళ్లలోపే బీపీ, షుగర్, గుండె జబ్బులు వంటివి వస్తున్నాయి. ఈనేపథ్యంలో ఆరోగ్యానికి హాని కలిగించే ఫాస్ట్ ఫుడ్, నూనె వస్తువులు అంత శ్రేయసరం కాదని వైద్యులు పేర్కొంటున్నారు. దీంతో, పేద, మధ్య తరగతి కుటుంబీకులు తిన్న ఆహారమే నేడు అన్ని వర్గాలకు దివ్య ఔషధంగా మారింది. కార్పొరేట్ వ్యాపారుల నుంచి రిక్షా తొక్కే సామాన్యుడి వరకు నోరూరించే వంటకాలకు స్వస్తి చెబుతూ, పూర్వ కాలం నాటి జొన్న, సజ్జ రొట్టెలు, రాగి జావ వైపు దృష్టి మళ్లించారు. దీంతో ప్రస్తుతం మార్కెట్లో కిలో బియ్యం రూ .50 ఉండగా, తెల్ల జొన్నల ధర రూ 50 నుండి.60 పలుకుతున్నది. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా జొన్న రొట్టెల తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇండ్లల్లో కూడా అనేక మంది అన్నం కు బదులు జొన్న పిండితో తయారు చేసిన ఆహారం తీసుకుంటున్నారు. పలు రకాల ధాన్యపు గింజలు కలిపి నూనె లేకుండా రొట్టెలు చేసుకొని తింటున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో తెల్ల జొన్నలకు డిమాండ్ పెరిగింది.

### - పోషక విలువలు పుష్కలం

ఫైబర్ పుష్కలంగా లభించే తెల్ల జొన్నలు, రాగులు, సజ్జల్లో అనేక పోషక విలువలు ఉన్నాయి. వీటితో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా శరీరంలో చక్కెర నిల్వలు తగ్గి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. మధుమేహం ఉన్న వారు జొన్నలు, రాగులు, సజ్జల వాడకాన్ని అధికం చేస్తున్నారు. మంచి పోషక విలువలున్న ఆహారం కావడంతో వైద్యులు సైతం వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. మధుమేహం, బీపీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులున్న వారికీ తినాలని సూచిస్తున్నారు. దీంతో



పట్టణాల్లో జొన్న రొట్టెలు తయారు చేస్తున్న వారికి ఉపాధి కూడా దొరుకుతున్నది. ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో చాలామంది మహిళలు , పొయ్యి ఏర్పాటు చేసి జొన్న రొట్టెల ను కొనుగోలుదారుల ఎదుటనే తయారు చేస్తూ, అందజేస్తున్నారు. వేడివేడిగా ఉంటుండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణ వాసులు వీటిని ఇండ్లకు తీసుకెళ్లి ఇంటిల్లి పాది అల్పాహారంగా తీసుకుంటున్నారు. దాంతో అటు అందరికీ ఆరోగ్యం లభిస్తుంది , ఇటు పల్లెల నుండి పట్టణానికి వచ్చి రొట్టెలు చేస్తూ ఉపాధి లభిస్తుందని జొన్న రొట్టెలు తయారు చేసి ఉపాధి పొందుతున్నామని మహిళలు అంటున్నారు.పొట్టకూటి కోసం వేరే ఊర్ల నుండి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి రొట్టెల వ్యాపారం చేసి ఉపాధి పొందుతున్నట్లు తెలుపుతున్నారు. కిరాయి ఇంట్ల ఉండి సొంతంగా మా కాళ్లపై మేము బతకాలని జొన్న రొట్టెల వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నం. పెద్దగా పెట్టుబడి అవసరం లేకుండా వ్యాపారం మొదలుపెట్టినం. ఒక్కో రొట్టె రూ .15 చొప్పున అమ్ముతున్న. రోజుకు 50 నుండి100 రొట్టెల దాకా అమ్మి రూ.500 నుండి1000 వరకు సంపాదిస్తున్న. ఉపాధి పొందుతున్నామని జొన్న రొట్టెల మహిళలు తెలిపారు.

**డాక్టర్ నాగేశ్వరరావు , ఎంబిబిఎస్ జనరల్ సర్జన్ లాప్రోస్కోపిక్ సర్జన్ ఆరోగ్య సూచనలు...!**

రోజు రాగి జావా జొన్న రొట్టె తో అన్ని వ్యాధులకు చెక్ పెట్టినట్లే అని డాక్టర్ నాగేశ్వరరావు సూర్య మేజర్ న్యూస్‌తో చరవాణిలో మాట్లాడారు ఈ రోజుల్లో చాలామంది బరువు తగ్గాలన్న ఉబకాయం నివారించాలన్నా ఇవే ఉత్తమమని సిఫార్సు చేస్తున్నారు ఇవి మాత్రమే కాక జొన్న రొట్టెలు తినడం వలన దీర్ఘకాలిక వ్యాధులు మన జోలికి రావని, కొలెస్ట్రాల్ తగ్గిస్తుందని, జొన్న రొట్టెలు ఫైబర్ ఎక్కువ ఉంటుందని కొలెస్ట్రాల్ తగ్గుతుందని తెలిపారు, జొన్న రొట్టె తినడం వల్ల మోషన్స్ ఫ్రీగా ఉంటాయని ఎముకల పట్టుత్వాన్ని కలిగి ఉంటుందని కాల్షియం లభిస్తుందని హార్ట్ కు సంబంధించిన, రోగాలు దూరంగా ఉంటాయని చెప్పారు జొన్న రొట్టె, రాగి జావా తీసుకోవడం వలన మన శరీరంలో అనేక మార్పులు వస్తాయని అన్నారు మధుమేహ సమస్య ఉన్నవారు రాత్రి భోజనంలో అన్నం మానేసి జొన్న రొట్టె తినాలని ఆయన



సూచించారు ఉదయం రాగి జావా ఆరోగ్యానికి చాలా మంచిదని తెలియజేశారు జొన్నలలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయని (నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్) నివేదికలు వెల్లడిస్తున్నాయని ఆయన అన్నారు ఇతర ధాన్యాలతో పోలిస్తే జొన్నల్లో శక్తివంతమైన ఆంటీ ఆక్సిడెంట్లు ఫినోలిక్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా దీర్ఘకాలిక రోగాల ప్రమాదాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు.




## మోదీ ఆకృతిలో ఆకట్టుకున్న విద్యార్థులు..

**సూర్య- నవీపేట్**



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రధానమంత్రి మోడీ ఆకృతిలో శుభాకాంక్షలు తెలుపుతూ ఆకట్టుకున్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి 500 మంది విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు నాడు తెలంగాణ విమోచన దినోత్సవం, వాల్మీకి జయంతి రావడం శుభపరిమాణం అని, అందుకే సెప్టెంబర్ 17 చాలా ప్రత్యేకమైన రోజు అని గుర్తు చేశారు. దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థికంగా మొదటి స్థానంలో ఉంచాలని వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతూ, నిస్వార్ధంగా నిత్యం భారత దేశ ప్రగతి కోసం పాటుపడుతున్న నాయకుడు మన నరేంద్ర మోడీ అని అన్నారు. గొప్ప నాయకుడి పుట్టినరోజు సందర్భంగా మండల ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య రాజంపేట**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కామరెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి కొమరం భీమ్ కాళోజి వందేమాతరం రామచంద్ర రావు దాసరథి చాకలి ఐలమ్మ తదితరులు పోరాట ప్రతిమ ద్వారా నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మరేందరో ఉద్యమకారులు, కవులు, కళాకారులు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత సంవత్సరానికి హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఎడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కలిగించిన సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్నదన్నారు.పుట్టుక నీది చావు నీది జీవితమంతా దేశానిది అన్న కాలోజీ మాటలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి సీనియర్ నాయకులు పిట్ల శీను గ్రామ అధ్యక్షులు. సాయి రెడ్డి రాజిరెడ్డి.రాము.బూత్ అధ్యక్షులు సంజీవరెడ్డి. రాజిరెడ్డి.నాగరాజు ప్రవీణ్. నరేష్. కిషోర్. నాగరాజు , జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న మాజీ జెడ్పిటీసీ ద్రోణవల్లి సతీష్

**సూర్య. బీర్కూర్**



కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు మరోసారి మానవత్వం చాటుకున్నారు.ఇటీవల బైరాపూర్ గ్రామంలో వరుసగా చోటుచేసుకున్న విషాద ఘటనలతో పలువురు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. కొందరు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా,మరికొందరు జీవనాధారాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో బుధవారం సతీష్ స్వయంగా గ్రామానికి వెళ్లి,బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,వారి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జీవనోపాధికి ఆధారంగా ఉన్న వ్యక్తులను కోల్పోయిన కుటుంబాల గురించి విచారం వ్యక్తం చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సుమారు 15 కుటుంబాలకు రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే అయినప్పటికీ,కష్టకాలంలో తోడుగా నిలిచిన సతీష్‌పై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు.ఈ సహాయం మా కష్టాన్ని కొంతైనా తగ్గించింది.ఇలాంటి సమయంలో మావెంట నిలిచిన నాయకుడు దైవంతో సమానమని అని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూఏ వ్యక్తి అయినా బాధపడుతున్న సమయంలో తోడుగా ఉండాలి. రాజకీయాలకు అతీతంగా సహాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. ప్రజల కష్టాలను చూసిన తర్వాత నిశ్చేష్టంగా ఉండటం సరైందికాదు. నాపరిధిలో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటాను.ఇతరులు కూడా ముందు కొచ్చి సహకరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షోభసమయంలో ప్రజలతో కలిసి ముందడుగు వేసిన ద్రోణవల్లి సతీష్ వంటి నాయకులు సమాజానికి అవసరమని గ్రామస్థులు కొని యాడారు.ఆయన వెంట గుమ్మ లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, స్వరూప శ్రీనివాస్ ,లింగమయ్య ఉన్నారు.

## అర్హులైన వారికి సకాలంలో పంట రుణాలు మంజూరు చేయాలి

**-జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ సకాలంలో పంట రుణాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. పోడు భూములకు కూడా పంట రుణాలను అందజేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు వరదల వల్ల దెబ్బతిన్న ఎం ఎస్ ఎం ఈ యూనిట్లకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు %ణఖీూ% ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్,2025 వరకు జరిగే క్యాంపెయిన్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్డీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ జూన్ త్రైమాసికంలో పంట రుణాలు స్వల్పకాలిక రుణాలు msmeరుణాలు సకాలంలో అందజేశామని ఉద్దేశించిన లక్ష్యాలను సాధించామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్, డిఆర్డిఏ పిడి సురేందర్, ఆర్బిఐ ఎజిఎం రాములు, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్, బ్యాంకర్లు మరియు జిల్లా అధికారులు పాల్గొనడం

## బిఎస్ఎన్ఎల్ బృందం పర్యటన..

**సూర్య- నవీపేట్**



నందిగాం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయాలని ఈ నెల 3న డిప్యూటీ జనరల్ మేనేజర్ జగ్గారాం ను ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు గ్రామస్తులు కలిసిన విషయం తెలిసిందే. ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు బుధవారం బిఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గణేష్ కుమార్ బృందం గ్రామానికి విచ్చేసి టవర్ ఏర్పాటు కొరకు పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బిఎస్ఎన్ఎల్ బృందాన్ని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుంజల నాగభూషణ్, డి సంజీవ్, సాయిలు ఘనంగా సన్మానించారు. టవర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.